అడవుల సంరక్షణకు కృషి చేయాలి

కొడిమ్యాల: తిర్మలాపూర్‌లో మాట్లాడుతున్న అటవీ శాఖ డిప్యూటీ రేంజర్ మౌనిక

కొడిమ్యాల/సారంగాపూర్/మల్యాల, డిసెంబర్ 5: అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అటవీ శాఖ డిప్యూటీ రేంజర్ మౌనిక కోరారు. కొడిమ్యాల మండలం తిర్మలాపూర్, సూరంపేట గ్రామాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో అడవుల పరిరక్షణ, అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణపై గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. అడవుల్లో అనుకొకుండా నిప్పు అంటుకుంటే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారి ప్రవీణ్, వన సంరక్షణ సమితి చైర్మన్ పిట్టల గంగాధర్, బేస్ క్యాంప్ సిబ్బంది, గ్రామస్తులు కొలకాని సత్యం, బల్లం ధర్మపురి, అంజయ్య, నరేశ్, రవి, శ్రీనివాస్ తదితరులున్నారు. బీర్‌పూర్ మండలం మంగెళ గ్రామంలో అటవీ శాఖ ధర్మపురి రేంజర్ శ్రీనాథ్, మాజీ వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్ రావు, మాజీ సర్పంచ్ చుంచు శారద-నరేందర్, నాయకులు తిరుపతి, ప్రభాకర్, అటవీ శాఖ అధికారులు రాథోడ్ ప్రకాశ్, గంగారం, కిరణ్, నవీన్, కార్యదర్శి రవి, బేస్ క్యాంపు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. మల్యాల మండలం గొర్రెగుండంలోని అడవిని రామన్నపేట హైస్కూల్ విద్యార్థులు సందర్శించారు. అడవిలో ఉండే వన్యప్రాణుల జీవనశైలి, వాటి సంరక్షణపై కొడిమ్యాల అటవీశాఖ రేంజర్ మొహినొద్దీన్ అవగాహన కల్పించారు.ఫారెస్ట్ సెక్షన్ అధికారి తోట రత్నమ్మ, బీట్ అధికారులు ప్రవీణ్‌కుమార్, వసీమ్ పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణపై అవగాహన

మెట్‌పల్లి, డిసెంబర్ 5: మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం, డ్రగ్స్ నిరోధక కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వినియోగ నివారణపై టీఎస్-న్యాబ్ రూపొందించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ, విద్యార్థులకు డ్రగ్స్ చేరుతున్న మార్గాలను గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడం, డ్రగ్స్‌కు దూరంగా ఉండేందుకు అనుసరించాల్సిన విధాలనాలపై మార్గనిర్దేశం చేశారు. డ్రగ్స్ గురించి తెలిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1908కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకటేశ్, అధ్యాపకులు శ్రీనివాస్, సీహెచ్ శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, జగపతి, నర్సయ్య, ప్రతిభ, మంజుల, సుదర్శన్, స్వర్ణలత, జాకీర్, భార్గవి, జ్ఞానేశ్వర్, ఫాతిమా, జమున, నాగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ధాన్యం కొనుగోళ్లు పూర్తి

పెగడపల్లి, డిసెంబర్ 5: మండలంలో వరి ధాన్యం కొనుగోళ్లు గురువారంతో పూర్తయ్యాయి. పెగడపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో 74 వేల క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు సంఘం చైర్మన్ వోరుగంటి రమణారావు, సీఈవో తడ్కమడ్ల గోపాల్‌రెడ్డి తెలిపారు. ఐకేపీ ఆధ్వర్యంలో 44900 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు ఏపీఎం సమత చెప్పారు. నంచర్ల సహకార సంఘం ఆధ్వర్యంలో 28500 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు చైర్మన్ మంత్రి వేణుగోపాల్, సీఈవో మధుకర్ పేర్కొన్నారు. నందగిరి సహకార సంఘం ఆధ్వర్యంలో 22 వేల క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు చైర్మన్ కర్ర భాస్కర్‌రెడ్డి, సీఈవో రవీందర్ రెడ్డి తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

కోరుట్ల రూరల్, డిసెంబర్ 5: కల్లూరు గ్రామ శివారులోని కస్తూర్బాలో కాంట్రాక్టు ప్రాతిపదికన అటెండర్ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి గంగుల నరేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన కోరుట్ల మండలానికి చెందిన మహిళా అభ్యర్థులు శుక్రవారం సాయంత్రంలోగా పాఠశాలలో స్టడీ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

మల్యాల: మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి చంద్రదీపక్

ప్రపంచ నేల దినోత్సవం

జగిత్యాల టౌన్/మల్లాపూర్/కొడిమ్యాల/కోరుట్ల రూరల్/మల్యాల/పెగడపల్లి/మేడిపల్లి, డిసెంబర్ 5: జిల్లాలోని 71 రైతు వేదికల్లో గురువారం ప్రపంచ నేల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయాధికారి సీహెచ్ రాంచందర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రైతులు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు. కాగా, రాయికల్ మండలం అల్లీపూర్ రైతు వేదికలో రైతులు, గురుకుల పాఠశాల విద్యార్థులకు పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్ సాయినాథ్, డాక్టర్ డీఏ రజినీదేవి, క్లస్టర్ ఏఈవో సుమలత నేలల స్వభావం, భూసార పరీక్ష, సేంద్రియ వ్యవసాయం గురించి వివరించారు. మల్లాపూర్ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఏవో లావణ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఏఈవో గజానంద్, రైతులు పాల్గొన్నారు. కొడిమ్యాల, పూడూర్, నల్లగొండ, తిర్మలాపూర్ రైతు వేదికల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఏఈవోలు రాజేశ్, ప్రశాంత్, శ్రీలత, గ్రీష్మ పాల్గొన్నారు. కోరుట్ల మండలం సంగెం, మోహన్‌రావుపేట, పైడిమడుగు, ఐలాపూర్, మల్యాల మండలం నూకపల్లి, తాటిపల్లి, మానాల రైతు వేదికల్లో ఏవోలు నాగమణి, చంద్రదీపక్, ఏఈవోలు కారుణ్యకుమార్, మంజుల, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు. పెగడపల్లి మండలం నంచర్ల రైతు వేదికలో ఏఈవోలు సరోజనీ, నవీన్, నాయకులు బుర్ర రాములుగౌడ్, రంగు ప్రభాకర్‌గౌడ్, ఎడ్ల శ్యాంసుందర్‌రెడ్డి, బుర్ర తిరుపతిగౌడ్, బుచ్చయ్య, మహేందర్, హనుమంతు, లచ్చయ్య పాల్గొన్నారు. మేడిపల్లిలోని రైతు వేదికలో జిల్లా వ్యవసాయాధికారి సీహెచ్ రాంచందర్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎండీ షాహిద్‌అలీ, ఏఈవో మంజుల, రైతులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్: లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జిల్లా కేంద్రం అభివృద్ధికి కృషి

జగిత్యాల, డిసెంబర్ 5: జిల్లా కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని 43వ వార్డులో డ్రేయిన్ స్లాబ్ నిర్మాణ పనులకు గురువారం ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగిత్యాలలో అభివృద్ధి పనులకు రూ.100 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అలాగే, జగిత్యాలకు చెందిన మతిన్ షరీఫ్ ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా నిమ్స్‌లో చికిత్స కోసం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ రూ. లక్షా 50 వేల ఎల్వోసీ మంజూరు చేయించారు. షరీఫ్ కుటుంబ సభ్యులకు ఎల్వోసీ పత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్ ఫిర్దోస్ తరున్నుమ్, ఏఈ శరన్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జగిత్యాల రూరల్, డిసెంబర్ 5: మండలంలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన కొత్తురి తిరుపతికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 13 వేల ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

కొడిమ్యాల, డిసెంబర్ 5: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి ఛాతిలో నొప్పిగా ఉందని కింద పడిపోగా గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించారు. అంబులెన్సు వచ్చేలోపు వ్యక్తి మృతి చెందాడు. మృతుడి ఎడమ చేతిపై రామ మహేశ్ అని పచ్చబొట్టు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు సెల్ నంబర్ 8712656831, 87126 56818లో సంప్రదించాలన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

మల్యాల, డిసెంబర్ 5: మ్యాడంపల్లి గ్రామానికి చెందిన తొట్ల రాయమల్లు(64) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. తొట్ల రాయమల్లు భార్య వీరవ్వ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. దవాఖానల్లో చికిత్స చేయించినా నయం కావడం లేదు. దీంతో మనస్తాపానికి గురైన రాయమల్లు తన ఇంటి ఆవరణలోని పాత ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. వీరవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేశ్‌కుమార్ తెలిపారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

మెట్‌పల్లి, డిసెంబర్ 5: పట్టణంలోని 10, 20వ వార్డుల్లో తడి, పొడి చెత్తపై మున్సిపల్ కమిషనర్ మోహన్ స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. తడి, పొడి, హానికరమైన చెత్తను వేరు చేసి వేర్వేరు బుట్టల్లో నిల్వచేసి మున్సిపల్ సిబ్బంది తీసుకువచ్చే వాహనంలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, పర్యావరణ ఇంజినీర్ విష్ణు, సిబ్బంది ముజీబ్, నిజామొద్దీన్, అశోక్, నరేశ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి ధర్వాజ ఏర్పాటు

సారంగాపూర్, డిసెంబర్ 5: రేచపల్లిలోని గండి వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని దాతల సహకారంతో పునర్నిర్మాణం చేపడుతున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆలయ ముఖ ద్వారానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్వాజ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అర్చకులు, నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీషర్టులు అందజేత

రాయికల్, డిసెంబర్ 5: ఉప్పుమడుగు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అల్లీపూర్‌కు చెందిన వ్యాపారవేత్త పొలాస శ్రీధర్ 60 టీషర్టులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌ను ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

రాయికల్, డిసెంబరు 5: పట్టణానికి చెందిన బోడుగం జలపతి రెడ్డి గురువారం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి పరామర్శించారు. జలపతి రెడ్డి అంత్యక్రియలకు హాజరయ్యారు.

న్యాయవాదులకు ప్రత్యేక ఎమ్మెల్సీ కోసం కృషి చేస్తా

మెట్‌పల్లి, డిసెంబర్ 5: న్యాయవాదులకు ప్రత్యేక ఎమ్మెల్సీ నియోజకవర్గం ఏర్పాటు కోసం శాసన మండలిలో పోరాటం చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి మదనం గంగాధర్ పేర్కొన్నారు. మెట్‌పల్లిలో బార్ అసోసియేషన్ సభ్యులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఉన్నట్లుగా న్యాయవాదులకు కూడా ఎమ్మెల్సీ నియోజకవర్గం ఉండాల్సిందనన్నారు. తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి మొదటి ప్రాధాన్యత ఓటుతో ఎమ్మెల్సీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం న్యాయవాదులు శాలువాతో సత్కరించారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు రాంబాబు, ఏజీపీ హఫీజ్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ గురుకులాల బాట

మెట్‌పల్లిలోని గురుకుల పాఠశాల ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

మారుతీనగర్, డిసెంబర్ 5: మెట్‌పల్లి పట్టణంలో బీఆర్ఎస్వీ నాయకులు గురువారం గురుకులాల బాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని బీసీ బాలికల, బాలుర, మైనార్టీ పాఠశాలలను సందర్శించారు. గురుకులాల్లో వంటగదులు, భోజనశాల, తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాల ఎదుట బీఆర్ఎస్వీ నాయకులు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ గురుకులాల బాట జిల్లా ఇన్‌చార్జీ జక్కుల వెంకటేశ్, రాష్ట్ర కార్యదర్శి మేడిచెలిమెల నాని, నాయకులు డాకూరి వెంకటేశ్, శ్యాం ప్రసాద్, బండి రవి తేజ, ప్రేమ్, మణిదీప్, కిశోర్ పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

మల్లాపూర్, డిసెంబర్ 5: చిట్టాపూర్ గ్రామానికి చెందిన కాటిపల్లి లక్ష్మారెడ్డి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కులస్థులను దూషిస్తూ మాట్లాడడంతో గ్రామానికి చెందిన బోడ రాజశేఖర్ ఫిర్యాదుతో పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో మెట్‌పల్లి డీఎస్పీ రాములు గురువారం గ్రామస్తులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ కిరణ్‌కుమార్, తదితరులున్నారు.

కస్తూర్బాను సందర్శించిన డీఈవో

మల్యాల, డిసెంబర్ 5: మండల కేంద్రంలోని కస్తూర్బాను జిల్లా విద్యాధికారి రాము గురువారం సందర్శించారు. హాస్టల్ పరిసరాలు, నిత్యావసర వస్తువులు, కూరగాయలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. 10 జీపీఏ సాధించేలా ప్రణాళికతో చదవాలని సూచించారు. ఆయన వెంట ఎంఈవో జయసింహారావు, పాఠశాల ప్రత్యేకాధికారి స్రవంతి, తదితరులున్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం తనిఖీ

కొడిమ్యాల, డిసెంబర్ 5: మండలంలోని తిప్పాయిపల్లి, పూడూర్ గ్రామాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాలను జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు పరమేశ్వరి, సీహెచ్‌వో రాజశేఖర్, నరేశ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో హనుమాన్ చాలీసా పారాయణం

మల్యాల, డిసెంబర్ 5: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో గురువారం వేదపాఠశాల విద్యార్థులు నిత్య హనుమాన్ చాలీసా పారాయణ పఠనం 108 సార్లు నిర్వహించారు. ఆలయ పర్యవేక్షకుడు హరిహరనాథ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ అశోక్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

మల్లాపూర్, డిసెంబర్ 5: ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని కోరుతూ పలు గ్రామాల్లోని మాదిగ, మాదిగ ఉపకులాల నాయకుల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా తహసీల్ కార్యాలయం వరకు సంఘాల నాయకులు ర్యాలీగా వెళ్లారు. ఈ మేరకు తహసీల్దార్ వీర్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ నాయకులు మాట్ల బుచ్చయ్య, పెంటపర్తి అశోక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలపై నిరసన

మెట్‌పల్లి/ధర్మపురి/జగిత్యాల టౌన్/మల్యాల/కోరుట్ల, డిసెంబర్ 5: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు తెలియజేసేలా నియోజకవర్గంలో బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ తీశారు. జిల్లా కేంద్రంలోని నిర్వహించిన బైక్ ర్యాలీని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు నలువాల తిరుపతి, రాగిళ్ల సత్యనారాయణ, జుంబర్తి దివాకర్, ఆడెపు నర్సయ్య, రాంరెడ్డి, ఆముద రాజు, సిరికొండ రాజన్న, దశరథరెడ్డి, జగదీశ్, సాంబారి కళావతి, మమత, దీటి వెంకటేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే, మెట్‌పల్లిలో నిర్వహించిన బైక్ ర్యాలీలో బీజేపీ నాయకులు బొడ్డ రమేశ్, సుఖేందర్‌గౌడ్, యాదగిరిబాబు, వడ్డెపల్లి శ్రీనివాస్, దొనికెల నవీన్, సదాశివ్, రాజ్‌పాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, జంగిటి శ్రీధర్ పాల్గొన్నారు. అలాగే, మల్యాలలోని బ్లాక్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ సర్కారు హామీలను అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వేణు, ప్రసాద్, బీవీఎస్ యాదవ్, శ్రవన్‌రెడ్డి, మల్లేశం, రాజశేఖర్, రాములు, మల్లేశం యాదవ్, రాములు, గంగారాం, కిషన్, సందీప్, గవాస్కర్ పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని వేంకటేశ్వరాలయం వద్ద కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలపై బీజేపీ చార్జీషీట్ పేరిట కార్నర్ మీటింగ్ నిర్వహించారు. సమావేశంలో బీజేపీ నాయకులు వడ్డెపల్లి శ్రీనివాస్, రాచకొండ యాదగిరి బాబు, చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, రుద్ర శ్రీనివాస్, గుంటుక సదాశివ్, బింగి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు. ధర్మపురి పట్టణంలో బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ చేపట్టారు.

డబుల్ బెడ్రూం ఇండ్లల్లో పనుల పరిశీలన

జగిత్యాల, డిసెంబర్ 5: నూకపల్లి డబుల్ బెడ్రూం ఇండ్లల్లో చేపడుతున్న మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంకులు, మంచినీటి పైపులైన్లు, విద్యుత్ పనులను గురువారం కలెక్టర్ బీ సత్యప్రసాద్ పరిశీలించారు. మౌళిక సదుపాయాల పనులను పరిశీలించారు. మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంక్‌లు, సీవరేజ్ లైన్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి, జనవరి మొదటి వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీవో మధుసూదన్, ఈఈలు రెహమాన్, శేఖర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ రాజేశ్వర్, మిలింద్, జలందర్, తహసీల్దార్ రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

షుగర్ నిర్ధారణ పరీక్షలు

జగిత్యాల, డిసెంబర్ 5: పట్టణంలోని సిటీ మెన్ టైలర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం షుగర్ నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీరాముల సుదర్శన్, తాటిపాముల వినోద్ కుమార్, వడ్లగట్ట శంకర్, గుండేటి గంగాధర్, సామల శ్రీహరి, శ్రీరాముల సుదర్శన్, కట్ల శ్రీనివాస్, వడ్లగట్ట గోపి, కాసారపు లక్ష్మీనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బీటులో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 5: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం మక్కలు క్వింటాలుకు కనిష్ఠ ధర రూ. 2100, గరిష్ఠ ధర రూ. 2388 చొప్పున పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. ఎంటీయూ 1010 రకం వరి ధాన్యం రూ. 1925–2150, హెచ్ఎంటీ రూ. 2251–2251, జేఎస్ఆర్ రూ. 2500 – 2802 చొప్పున పలికినట్లు వివరించారు.

ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ

ధర్మపురి, డిసెంబర్ 5: ధర్మపురి క్షేత్రంలో గురువారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జరిపించుకున్నారు. అనంతరం ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివారలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

దివ్యాంగుల దినోత్సవం

కొడిమ్యాల, డిసెంబర్ 5: మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగ పిల్లలకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు విజయేంద్ర, సురేశ్, లక్ష్మీరాజం, వైద్యుడు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి సర్కారు పెద్దపీట

జగిత్యాల, డిసెంబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెడుతూ వారికి పెద్దపీట వేస్తున్నదని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల కొత్త బస్టాండ్‌లో గురువారం ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు సర్కారు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, కౌన్సిలర్లు, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి డిపోల మేనేజర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

కథలాపూర్, డిసెంబర్ 5: కథలాపూర్ మండలం కలికోట గ్రామానికి చెందిన మార్కం చిన్నగంగారాం(52) గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... చిన్నగంగారాం బుధవారం సాయంత్రం పొలం వద్దకు బైక్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో గురువారం మధ్యాహ్నం వరంగల్‌లోని ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. చిన్నగంగారాం సోదరుడు మార్కం రామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

అయ్యప్ప ఆలయ అభివృద్ధికి విరాళం

కోరుట్ల, డిసెంబర్ 5: పట్టణంలోని అయ్యప్ప, జ్ఞాన సరస్వతీ ఆలయ అభివృద్ధికి ఆడెపు శంకర్–భారతి రూ. 51,116, గట్ల ఆనంద్–భాగ్యలక్ష్మి రూ. 21,116, ఇట్యాల శంకర్–విజయలక్ష్మి రూ. 11,116 అందజేశారు. దాతలను ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ శాలువాతో సత్కరించి, స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఇక్కడ ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొడిమ్యాల, డిసెంబర్ 5: నాచుపల్లి జేఎన్టీయూలో ఈఈఈ విభాగంలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పని చేసిన కొడిమ్యాలకు చెందిన కొత్తూరి సురేందర్ ఇటీవల మృతి చెందాడు. కళాశాల అధ్యాపకులు, సహ ఉద్యోగులు, విద్యార్థులు రూ. 2 లక్షలు జమ చేసి సరేందర్ కుటుంబ సభ్యుల పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాన్ని కళాశాల ప్రిన్సిపాల్ బిట్ల ప్రభాకర్ గురువారం సురేందర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ వసంత్ కుమార్, ఈఈఈ విభాగాధిపతి శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థిని అదృశ్యం

మారుతీనగర్, డిసెంబర్ 5: మెట్‌పల్లి పట్టణంలోని విద్యానగర్‌లో గల ఓ ప్రైవేట్ పాఠశాల హాస్టల్‌లో ఉంటూ పదో తరగతి చదువుతున్న విద్యార్థిని(16) అదృశ్యమైంది. గురువారం మధ్యాహ్నం భోజన విరామం తర్వాత విద్యార్థిని కనిపించకపోవడంతో హాస్టల్ నిర్వాహకులు వెతికారు. ఆమె ఆచూకీ తెలికపోవడంతో అమ్మక్కపేటలో ఉన్న విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రులు, బంధువులు వచ్చి పాఠశాల యాజమాన్యాన్ని నిలదీశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీ పట్టివేత

మెట్‌పల్లి, డిసెంబర్ 5: ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న లారీని గురువారం మెట్‌పల్లి పోలీసులు పట్టుకున్నారు. పట్టణ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... పట్టణ శివారు హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద రెవెన్యూ సిబ్బందితో కలిసి పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా, మేడిపల్లి మండలం దమ్మన్నపేట నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీ పట్టుబడింది. ఇసుకను నిజామాబాద్‌కు తరలించి అధిక ధరకు అమ్ముతున్నట్లు డ్రైవర్‌ను విచారించగా తేలిందన్నారు. రెవెన్యూ అధికారుల ఫిర్యాదుతో లారీ డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

మారుతీనగర్, డిసెంబర్ 5: హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మెట్‌పల్లికి చెందిన విద్యార్థులు శ్రీదివ్య, హర్షిణి, శ్రీకృప, రోమిత్, శ్రీనిధి, కృతిక్, శ్రీకేష్, చైతన్య, హిరణ్య ప్రతిభ చూపి బెల్టులు, ప్రశంసా పత్రాలు సాధించినట్లు శిక్షకుడు సుదర్శన్ తెలిపారు. విద్యార్థులు కరాటే శిక్షకులు ప్రవీణ్‌కుమార్, వంశీనాయుడు, నవీన్ అభినందించారు.

రక్తదానం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 5: జగిత్యాల కేసీఆర్ సైన్యం వైస్ ప్రెసిడెంట్ సొందకారి సురేశ్ గురువారం తన పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేశారు. ఆపదలో ఉన్న చిన్నారి ప్రవళికకు రక్తదానం చేసి ఆదుకున్న సురేశ్‌ను కేసీఆర్ సైన్యం జిల్లా అధ్యక్షుడు రాజు, తదితరులు అభినందించారు.

అయ్యప్ప దీక్ష స్వీకరణ

మారుతీనగర్, డిసెంబర్ 5: మెట్‌పల్లిలోని అయ్యప్ప ఆలయంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గురువారం అయ్యప్ప దీక్ష స్వీకరించారు. గూడెం గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్యులు చేతుల మీదుగా 36వ సారి అయ్యప్ప దీక్ష స్వీకరించి, స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు

పెగడపల్లి, డిసెంబర్ 5: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నెహ్రూ యువ కేంద్రం, శాతవాహన యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన జట్లకు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ మేనేజర్ భూమేశ్, వలంటీరు మారం గణేశ్, పీఈటీ కళ్యాణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుస్తకాలు మంచి నేస్తాలు

మారుతీనగర్, డిసెంబర్ 5: పుస్తకాలు మంచి నేస్తాలుగా నిలుస్తాయని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్‌పల్లి పట్టణంలో నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తక ప్రదర్శనను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంచార పుస్తక ప్రదర్శన కేంద్ర సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి కల్యాణం

కొడిమ్యాల, డిసెంబర్ 5: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధనాచార్యులు, ఆలయ పూజారి రమేశ్, భక్తులు పాల్గొన్నారు.

దత్త జయంతి వేడుకలు

కోరుట్ల, డిసెంబర్ 5: పట్టణంలోని సాయిబాబా ఆలయంలో దత్త జయంతిని పురస్కరించుకొని ఈనెల 8 నుంచి 15వ తేదీ వరకు రథోత్సవం, సామూహిక గురు చరిత్ర సప్తాహ పారాయణం, ఇతర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కాంతారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు తరలిరావాలని కోరారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా వంగపల్లి స్వాతి, D/o. రాంమోహన్, R/o. రేకులపల్లి గ్రామం, బీర్‌పూర్ మం॥, జగిత్యాల జిల్లా గారు జగిత్యాల టౌన్‌లో సర్వే నెం. 220, విస్తీర్ణం 485.67 చ.గ.లలో నిర్మితమైన RCC గృహం నెం. 8-2-8/42/31/a గల దానిని వాసాల పద్మవాని, W/o. రవీందర్, R/o. ధరూర్ క్యాంప్, జగిత్యాల గారి నుండి ఖరీదు చేయుటకు లోను నిమిత్తము ICICI BANK LTD, జగిత్యాల బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ వాసాల పద్మవాని గారు ఇట్టి ఇంటి ప్లాటును 1) బత్తుల భారతి, W/o. శంకరయ్య, R/o. అరవిందనగర్, జగిత్యాల, 2) మిట్టపెల్లి గంగారెడ్డి, S/o. గంగారాం, R/o. అంతర్గాం, జగిత్యాల గార్ల నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెం. 2379/2009 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 2417/2002 గలది పోయినదని వాసాల పద్మవాని గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజుపై లేదా పై ప్రాపర్టీపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేనిచో ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో ICICI BANK LTD, జగిత్యాల బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- సాన చంద్రమోహన్ అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777, 9141499999.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, KANDHALA RAJASHEKAR REDDY, S/o. KANDHALA RAM REDDY, R/o. H.No. 2-23, Godiselapeta village, Endapalli mandal, Jagtial dist, TG, corrected as my spouse/wife name MANJULA KANDHALA in place of MANJULA MANJULA for passport (No: Y6573583) purpose.

CHANGE OF NAME

★Guguloth Padma W/o. Guguloth Gadhar (old name) H.No: 5-116/5, Badi Thanda, mandal Rudrangi, Rajanna Sircilla Dist. my Name was changed to GUGULOTH RAJITHA, W/o. GUGULOTH GADHAR (New Name)

NTK-335492

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.